# పర్సనల్ టచ్

**- శశి & బోస్ బేతనపల్లి**

కీర్తిశేషులు కిడాంబి రఘునాథ్ గారి గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. అన్ని విధాల చిన్నవాళ్ళ మయిన మమ్మల్ని ఎంతో ప్రేమగా పలకరించి క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఉండేవారు. క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం క్రొత్త కేలెండర్, నూతన సంవత్సర శుభాకాంక్షలు మాకు అందించేవారు. మాకు నచ్చిన మమ్మల్ని మెచ్చిన మనిషి మన మధ్య లేకపోవడం ఎంతయినా విచారకరం.

యోగక్షేమాలతో పాటు ఆయన పర్సనల్ టచ్ ఎలా ఉంటుందో చెబుతాను. ఒకసారి మాటల సందర్భంలో ఆయన "ప్రవాసాంధ్ర రంగూన్ పుర ప్రముఖుల్లో, మీకు ఎవరైనా తెలుసునా?" అని అడిగారు. "ఒకప్పుడు, మా మామ గారు వున్నారు అక్కడ " అన్నాను. మరుసటి రోజు ఫోను చేసి "మీ మామ గారి పేరు ఫలానా పేజీలో ఉంది. మీ కోసం రంగూన్, ప్రముఖ ప్రవాసాంధ్రుల మీద ప్రచురించిన పుస్తకం ఉంచాను, తీసుకోండి" అని అన్నారు. నేను చూడని, నేను కలియని మామగారి గురించి ఏమి వ్రాశారో అన్న కుతూహలం గుఱించి మీకుచెప్పనవసరం లేదనుకొంటా.

మేము వ్రాసిన కథలకు సద్విమర్శ చేస్తూ "తెలుగు జ్యోతి" లో ప్రకటిస్తూ ఉండేవారు. ఎప్పుడు కల్సినా - ఏదో ఒకటి వ్రాయాలి అని ప్రోత్సహిస్తూ ఉండేవారు.

*"గురు, కిడాంబి నామే సదా స్మరామి"*

"నింద" కథ - కీర్తిశేషులు కిడాంబి రఘునాథ్ గార్కి అంకితం.